క్లుప్తంగా

స్కానింగ్ మిషన్లు ఏర్పాటు చేయండి

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో స్కానింగ్ మిషన్లను ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సీటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్‌తో పాటు ఇతర స్కానింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సౌకర్యాలు లేకపోవడం ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్‌ల కోసం హనుమకొండ, వరంగల్‌లోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వాపోయారు.

ఎంపీ పరామర్శ



చిట్యాల: మండలంలోని నవాబుపేట మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. సమాచారం తెలుసుకున్న ఎంపీ కడియం కావ్య ఆమెను గురువారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

దుంపిల్లపల్లిలో ఎమ్మెల్సీ..



రేగొండ: మండలంలోని దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన రావుల లక్ష్మి ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి గురువారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపు భిక్షపతి, మాజీ సర్పంచ్ లెంకల రాజిరెడ్డి ఉన్నారు.

వాహనాల తనిఖీ



మహాముత్తారం: మండలంలోని నిమ్మగూడెం, యామన్‌పల్లి ప్రధాన రహదారిలో గురువారం ఎస్సై మహేందర్‌కుమార్ వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితులను విచారించి వదిలేశారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీపీకి సన్మానం



కాళేశ్వరం: ఐదేళ్లుగా మండల ప్రజలకి సేవలు అందించి, మండల అభివృద్ధికి, మైనార్టీల సంక్షేమానికి కృషి చేసిన తాజా మాజీ ఎంపీపీ బి.రాణిబాయి రామారావును జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు శాలువాలతో సత్కరించారు. గురువారం జిల్లా మైనార్టీ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సలావుద్దీన్, ఉపాధ్యక్షుడు ఇరిషాద్ అహ్మద్, కార్యదర్శి గయాస్ ఖాన్, నాయకులు కలిమొద్దీన్, శంశీర్ ఖాన్ తదితరులు మాజీ ఎంపీపీని ఘనంగా సన్మానించారు.

బండి సంజయ్ జన్మదిన వేడుకలు



చిట్యాలలో కేక్ కట్ చేస్తున్న నాయకుల

టేకుమట్ల: కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ మండల ప్ర ధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు ఆధ్వర్యంలో బీ జేపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

చిట్యాల: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. టపాసులు కాల్చి కేక్ కట్ చేశారు.

కాళేశ్వరం: కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు మహదేవపూర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పార్టీ నాయకుడు చల్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు నాటి, పండ్లు, లడ్డు పంపిణీ చేశారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.


మూతపడిన హరితహోటల్, దెబ్బతిన్న టైల్స్





పాండవుల గుట్టపై పట్టింపేది?

- అభివృద్ధికి నోచుకోని పర్యాటక ప్రాంతం
- ఇబ్బందులు పడుతున్న పర్యాటకులు



పాండవుల గుట్ట

రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులోని పాండవుల గుట్ట జిల్లాలోనే ప్రముఖ పర్యటక ప్రాతం. నిత్యం పర్యాటకులు ఇక్కడి వస్తూ ఎంతో అనుభూతి చెందుతారు. పాండవుల గుట్టలో రాతియుగం నాటి విశేషాలను దాచుకున్న గుహలు పరిశోధకులు, చరిత్రకారులను ఆకర్షిస్తుంటే గుహలపై ఉన్న కొండలు సాహసికులను ట్రెక్కింగ్ చేయమంటూ ఆహ్వానిస్తుంటాయి. వర్షాకాలంలో గుట్టల్లోంచి జాలువారే జలపాతాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. కానీ పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశం ఉన్నప్పటికీ ఈ గుట్టలను పట్టించుకునే నాథులే కరువయ్యారు.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తింపు

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా 90 అతి ప్రాచీన ప్రాంతాలను గుర్తించగా అందులో రాష్ట్రంలోని పాండవులగుట్ట ఒకటి. హిమాలయాల కంటే ముందుగానే పాండవులగుట్టలు ఏర్పడినట్లు వారు గుర్తించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపిన అధికారులు ఆ దిశగా ఎటువంటి పనులు చేపట్టలేదు.

కనీస వసతులు కరువు

పాండవులగుట్టల వద్ద గల ప్రకృతి అందాలను ఆస్వాదించాడానికి వచ్చే పర్యాటకులకు కనీస వసతులు కరువయ్యాయి. గుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన హరిత హోటల్ కొన్ని సంవత్సరాలుగా మూసి ఉండటంతో శిథిలావస్థకు చేరుకుంది. పర్యాటకుల తాగు నీటి వసతి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండటంతో నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. గుట్టల ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడం లేదు. కొత్తపల్లి(బి) నుంచి గుట్టలకు వెళ్లే దారి కంకర తేలి గుంతలమయం కావడంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని పర్యాటకులు స్థానికులు కోరుతున్నారు.



కంకర తేలిన రహదారి



నిరుపయోగంగా ఉన్న వాటర్‌ప్లాంట్



పని చేయని సీసీ కెమెరాలు

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్స్ సభ్యులు

కాటారం: మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన పాటో గ్రాఫర్ దిండు రవికుమార్ కుటుంబాన్ని ఫొటో గ్రాఫర్ యూనియన్ సభ్యులు గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.30వేలు ఆర్థిక సాయం అందజేశారు. జిల్లా ఫొటో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు రఫీ, మండల అధ్యక్షుడు శివ, ఈర్నాల సుమన్, రాజేంద్రప్రసాద్, సందీప్, రమేశ్, సత్యం, రాజబాబు, ప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి మండలం ఎల్లారెడ్డిపల్లిలో..



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

మొగుళ్లపల్లి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన రంగోజు రమేశ్ అమ్మమ్మ ఇటీవల మృతి చెందింది. అతడితో పిడిసిల్ల పాఠశాలలో పదోవ తరగతి చదువుకున్న స్నేహితులు రమేశ్‌కు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మల వెంకటేష్, బుర్రసాగర్, సూత్ర రాజేష్, గోనె విక్రమ్, గుడిశాల సూర్యప్రకాశ్, వంగ సాయికృష్ణ, గంట భాస్కర్, చెంచు రఘు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ

మల్హర్: మండలంలోని వల్లెకుంట గ్రామానికి చెందిన అయిత ప్రకాశ్‌రెడ్డి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా గురువారం హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశ్‌రెడ్డి వల్లెకుంట గ్రామానికి రెండు సార్లు సర్పంచ్‌గా, ఎంపీపీగా సేవలందించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రకాశ్‌రెడ్డిని మాజీ ఎంపీపీ మల్హల్‌రావు, మాజీ జెడ్పీటీసీ అయిత కొమల రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

అభినందనలు

టేకుమట్ల: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జిల్లా, మండల నాయకులు వైనాల రవీందర్, సట్ల కొమురయ్య, దొంతుల శ్రీనివాస్, వైనాల యశ్వంత్, ఆరుముళ్ల రాజు, తదితరులు ఉన్నారు.

సన్మానం

కాళేశ్వరం: హైదరాబాద్‌లో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రకాశ్‌రెడ్డి ప్రమాణస్వీకరణ చేసిన సందర్భంగా మహదేవపూర్, కాళేశ్వరం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. అ లాగే శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రా జబాబు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీశ్రీనివాసరెడ్డి, బన్సోడ రామారావు, కాళేశ్వరం గ్రామశాఖ అధ్యక్షుడు మంగాయి లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోటు మల్లారెడ్డి వేర్వేరుగా సన్మానించారు.



కాళేశ్వరం: స్వామివారి చిత్రపటం అందజేస్తున్న నాయకులు



మల్హర్: ప్రమాణస్వీకారం చేస్తున్న ప్రకాశ్‌రెడ్డి

కుటుంబ నియంత్రణ పాటించాలి



టేకుమట్ల: ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో వైద్య సిబ్బంది



మొగుళ్లపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

టేకుమట్ల: ఒకరు లేక ఇద్దరు పిల్లలతో సరిపెట్టుకుని కుటుంబ నియంత్రణ పాటించాలని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆశాజ్యోతి అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఆస్పత్రిలో ఆశ, ఏఎన్ఎం, యువ దంపతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ కాన్పుకి, కాన్పుకి మధ్యలో ఎడ కోసం యువ దంపతులు గర్భస్థ నిరోధ సూత్రాలు పాటించాలన్నారు. ఒకరు లేదా ఇద్దరు పిల్లల తర్వాత ఆడవారు ట్యూబెక్టమీ, మగ వారు వేసెక్టమీ ఆపరేషన్లు చేపించుకుని కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధురిమ, హెచ్ఈఓ జమాలుద్దిన్, మెచ్‌వీ విజయ, ఫార్మాసిస్టు విద్యాసాగర్, హెల్త్ అసిస్టెంట్లు కృష్ణారెడ్డి, సతీశ్, డీఈఓ రమేశ్, స్టాఫ్ నర్సు చిత్ర, ఏఎన్ఎం సంగీత, రాజ్యలక్ష్మీ, లావణ్య, స్వరూప, రాజేశ్వరీ, మంజుల, సునీత, భాగ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవత ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా పెరగడం వల్ల ఆర్థిక పరమైన ఇబ్బందులు, నిరక్షరాస్యత లాంటి అనేక సమస్యలు అధికమవుతాయన్నారు. జనాభా పెరగకుండా ఉండాలంటే అందరూ ఒకరూ లేదా ఇద్దరూ పిల్లలతో కనడం ఆపాలని, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలన్నారు. ఒకరు లేదా ఇద్దరు ముద్దు అని నినాదిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సంధ్య, విద్యాసాగర్, పర్యవేక్షకురాలు సునీత, జమున, ఆరోగ్య సహాయకుడు భిక్షపతి, వైద్యసిబ్బంది కల్పన, సరిత, సంపూర్ణ, శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణపై అవగాహన

కాటారం: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గురువారం కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు. నియంత్రణ తాత్కాలిక పద్ధతులు కండోమ్, ఛాయా మాత్రలు ఐయుడీసీ పీహెచ్‌ఎసీలో అందుబాటులో ఉన్నాయని వైద్యులు తెలిపారు. అలాగే శాశ్వత పద్ధతులు వసెక్టమి, టుబెక్టమి జిల్లా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు మౌనిక, డాక్టర్ వందన, స్టాఫ్ నర్స్ కృపా, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై చిన్నచూపు



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ములుగు రూరల్: విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి అన్నారు. విద్యార్థుల పెండిగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రియబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. గురువారం విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏఓ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు ఉన్నత విద్యకు పేద, మధ్య తరగతి విద్యార్థులు దూరం కాకుండా జిల్లా కేంద్రంలో ఎస్సీ సెల్ఫ్‌మెనేజిమెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని అన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కాక విద్యార్థులకు కళాశాల యజమానులు సర్టిఫికేట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సాదు రాకేష్, మోరె లక్ష్మణ్, రమేష్, ముస్తాఫ్, సాయిచరణ్, శివ, మణికంఠ , విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద గిరిజన విద్యార్థులకు చేయూత

ఏటూరునాగారం: ఏటూరునాగారం మండలం రామన్నగూడెం, కన్నాయిగూడెం మండలం సింగారం గ్రామాలకు చెందిన ఆదివాసీ విద్యార్థునులకు మంత్రి సీతక్క కుమారుడు సూర్య చేయూతనందించారు. కోడి శశాంక, ఆలం శ్వేత నిరుపేదకు చెందిన వారు కావడంతో వారికి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక్కో విద్యార్థికి రూ.25వేలను అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న తెలిపారు. విద్యార్థులు నీట్‌లలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ(బీఎస్సీ బీఈడీ)లలో పుదుచేరి, జలందర్ రాష్ట్రాల్లో సీట్లు పొందారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, నాయకులు ఎండి ఖలీల్, గుండ్ల దేవేందర్, వావిలాల నర్సింగరావు, గౌస్ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న వెంకన్న

న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

వెంకటాపురం(కె): భద్రాచలం కేంద్రంగా గొండ్వానా న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వీరయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం డివిజన్ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూనెం మునేశ్వరావు, పూనెం సాయి, పూనెం ప్రతాప్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

గోవిందరావుపేట: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సోమలగడ్డ గ్రామంలో సైబర్ నేరాలపై ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలెవరూ కూడా సైబర్ నేరగాళ్ల మోసపూరిత మాటలకు మోసపోకూడదని అన్నారు. ఆన్‌లైన్ వెబ్ సైట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేయడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వచ్చినట్లు పార్ట్ టైం జాబ్ అంటూ, లోన్ ఆప్స్ అంటూ వివిధ రకాలుగా మోసం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ఎట్టి పరిస్థితిల్లో కూడా ఎవరూ మోసపోకూడదు అని అన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు

అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. పస్రా పోలీస్‌స్టేషన్ పరిధిలోని టేకులకుంట గొత్తికోయగూడెంను గురువారం ఎస్సై సిబ్బందితో సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజలతో మాట్లాడుతూ.. ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామానికి వస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాల వల్ల వరదలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వారి ఆరోగ్యం గురించి ఇతరత్రా రోగా ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న స్కౌట్ అండ్ రోవర్స్

భూపాలపల్లి రూరల్: నాటిన మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని భూపాలపల్లి భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ఇన్‌చార్జ్ సంజీవరావు సూచించారు. వన మహోత్సవంలో భాగంగా మున్సిపల్ పరిధి సుభాష్ కాలనీలోని స్కౌట్‌డెన్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ సంజీవరావు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డెన్ ఆవరణలో 50 మొక్కలు నాటారు. ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం లీడర్స్ శ్రీనివాసరావు, తిరుపతి, రోవర్స్‌పుల్యాల తిరుపతి, వినయ్, వెంకటేశ్, సుమన్‌లు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

చిట్యాల: మండలంలోని జడలపేట ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పద్మ, రామకృష్ణ, పాషా, సంజీవ, హరితలను గురువారం విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వాసంతి, మాజీ సర్పంచ్ కామిడి రత్నాకర్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ స్వప్న, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ సంగీత, ఉపాధ్యాయులు మధు, లక్ష్మీ, పావని, లావణ్య, శరత్ బాబు, రఘుపతి, రజిత, లింగయ్య, గ్రామస్తులు ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ ప్రకియ నిలిపివేయాలి

ములుగు రూరల్: ప్రభుత్వం కొత్త జీఓను విడుదల చేసేంత వరకు అంగన్‌వాడీల రిటైర్మెంట్ ప్రక్రియ నిలిపి వేయాలని అంగన్‌వాడీల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి సమ్మక్క డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్‌వాడీలు జిల్లా కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1334 మెమో ప్రకారం 65 సంవత్సరాలు నిండిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ ప్రకటించి విధులకు హాజరు కాకుడదని తెలిపారని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అంగన్‌వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి ఇప్పిస్తామని ఫైల్ ఆర్థిక శాఖ వద్ద ఉందని తెలిపారని జీఓ విడుదల అయ్యేంత వరకు అంగన్‌వాడీలను విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు రత్నం రాజేందర్, సరిత, సూరమ్మ, వెంటేశ్వరి, ధనలక్ష్మీతో పాటు తదితరులు పాల్గొన్నారు.